ప్రజాశక్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సమస్యలను పరిష్కరించకుంటే రణమే

- యుటిఎఫ్ రణభేరి సభలో నేతలు - కదంతొక్కిన ఉపాధ్యాయులు
- ప్రభుత్వం మారినా ఉద్యోగుల సమస్యలు తీరలేదు : ఎపిజెఎసి చైర్మన్ విద్యాసాగర్



రణభేరి మోగిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ సాచివేత ధోరణి సహించేది లేదని, సమస్యలు ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని యుటిఎఫ్ నేతలు హెచ్చరించారు. ఈనెల 15-19 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యుటిఎఫ్ రణభేరి జాతా ముగింపు బహిరంగ సభ గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో గురువారం నిర్వహించారు. 26 జిల్లాల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సభలో హాజరయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి ప్రారంభ ఉపన్యాసం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ డోలుతో రణభేరి మోగించారు. ఎపి జెఎసి ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ ముఖ్యవక్తగా మాట్లాడారు. ప్రభుత్వం మారినా ఉద్యోగుల సమస్యలు మాత్రం మారలేదన్నారు. తమకు రావాల్సిన బకాయిల కోసం రోజూ అడుక్కోవాల్సి వస్తోందని కొత్త డిమాండ్లు లేవని, ఉద్యోగుల దాచుకున్న సొమ్మును కూడా వినియోగించుకోకుండా ప్రభుత్వం అడ్డుకుంటోందని అన్నారు. పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు, బకాయిలు విడుదల, హెల్త్ కార్డుల సమస్యల, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, తదితర సమస్యలపై అక్టోబర్‌లో జెఎసి సభ్య సంఘాలతో రాష్ట్ర విస్తృత సమాశం నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వంలో ప్రతి విషయంలో అలక్ష్యం జరుగుతోందని, జెఎసి ఇకపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించటానికి, ప్రైవేటీకరణ ప్రమాదం నుండి ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవానికి ఉపాధ్యాయులు ఉద్యమించాలన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాలు అన్నీ సరిచేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి అంతకంటే వేగంగా సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. 24 వేల ఫౌండేషన్ స్కూల్స్, బేసిక్ ప్రైమరీ స్కూల్స్ అత్యధికం ఏకోపాధ్యాయులతో, విద్యార్థుల సంఖ్య సరిపడా లేక వాటి మనుగడ ప్రమాదంలో పడిందని చెప్పారు. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయుల్ని పూర్తిగా విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదించిన చట్ట సవరణ వల్ల పెన్షనర్లకూ పిఆర్‌సి వర్తింపు గ్యారంటీ లేదన్నారు. సిపిఎస్, జిపిఎస్‌ను అంగీకరించబోమని, ఒపిఎస్ అమలు చేయాల్సిందేనని ఉద్ఘాటించారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విద్యారంగంలో ప్రభుత్వ సంస్కరణలు ప్రభుత్వ విద్యకు ప్రమాదకరంగా మారాయన్నారు. గత ప్రభుత్వం 6 రకాల స్కూళ్ళ పెడితే ఈ ప్రభుత్వం 9 రకాలు తెచ్చిందన్నారు. 9600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేసి, గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం వాటిల్లో ప్రతి తరగతికీ ఉపాధ్యాయుడిని కేటాయించలేదని విమర్శించారు. హైస్కూల్స్‌లో ఎంత మంది ఉపాధ్యాయులున్నా ఒక సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడితోనే బోధన చేయిస్తున్నారన్నారు. 2లో

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

13 గంటల పని విధానం వద్దు

- దీనికి వ్యతిరేకంగా ఐద్వా రాష్ట్ర మహాసభలో కార్యాచరణ
- ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి విన్నవిస్తాం
- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కార్మిక హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 13 గంటల పని విధానాన్ని విరమించుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. కొలనుకొండలోని కార్యాలయంలో ఐద్వా రాష్ట్ర విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి అధ్యక్షత వహించగా రమాదేవి మాట్లాడుతూ 13 గంటల పని విధానాన్ని ఐద్వా పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడమే కాక కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళలు ఇప్పటికే ఇంటి పని చేస్తూ, కుటుంబ పోషణ కోసం బయట పనిచేసే పరిస్థితుల్లో అదనపు పనిభారాన్ని మహిళా కార్మికులపై వేసే విధంగా తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. ఇది అమలైతే మహిళలు కుటుంబంతో గడిపే సమయం, మానవ సంబంధాలను కోల్పోయే పరిస్థితి దాపురిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, ఎమ్మెల్యేలు, మంత్రులకు విన్నవిస్తామని చెప్పారు. 13 గంటల పని విధానానికి వ్యతిరేకంగా వచ్చేనెల 13, 14, 15 తేదీల్లో అనంతపురంలో జరిగే ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలో ఐక్య కార్యచరణ రూపొంది స్తామని తెలిపారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శులు శ్రీదేవి, డి.శ్రీనివాస కుమారి, అలివేలు, పూర్ణ, రమణి పాల్గొన్నారు.

21 వాటర్ ప్లాంట్లు సీజ్

హానికర బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు

కలుషిత తాగు నీటిని సరఫరా చేస్తున్న 21 మినరల్ వాటర్ ప్లాంట్లను గుంటూరు నగరపాలక సంస్థ సీజ్ చేసింది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు, ఆహారం వల్ల డయేరియా కేసులు నమోదతున్న నేపథ్యంలో నగరంలోని 120 మినరల్ వాటర్ ప్లాంట్లు సరఫరా చేస్తున్న తాగు నీటి నమూనాలను మంగళగిరిలోని ఐపిఎంపిహెచ్ ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రీజినల్ పిహెచ్ లాబరేటరీలో పరీక్షించారు. 21 ప్లాంట్ల నుండి విక్రయించే నీటిలో హానికారిక బ్యాక్టీరియాను గుర్తించినట్లు కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఆయా ల్యాబ్ రిపోర్డును ప్రభుత్వానికి పంపారని, ప్రభుత్వం తక్షణమే ఆయా వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్లు సీజ్ చేశామని పేర్కొన్నారు. ఐపీడీ కాలనీలోని పెరల్స్ ఎంటర్ ప్రైజెస్, నల్లచెరువులోని నీల్ డ్రాప్, శ్రీనివాసరావుతోట 60 అడుగుల రోడ్డులోని మై ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, చరణ్ వాటర్ ప్లాంట్, రెడ్ల బజార్‌లోని కెపి.రావు ప్లాంట్, అంబేద్కర్ నగర్‌లోని జెఎస్ వాటర్ ప్లాంట్, పాత గుంటూర్ బాలాజీ నగర్‌లోని ఏకావారివీధి వాటర్ ప్లాంట్, మల్లికార్జునపేటలోని గురుశ్రీ మినరల్ వాటర్ ప్లాంట్, ఏ.టి అగ్రహారంలోని బాషా కూల్ డ్రింక్, శివనగారాజు కాలనీలోని 2లో

తమిళనాడు అథ్లెట్లకు ట్రోఫీని అందిస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు

అథ్లెటిక్స్ ఓవరాల్‌ఛాంప్ తమిళనాడు

బహుమతి ప్రదానోత్సవానికి హాజరైన శాప్ చైర్మన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా తమిళనాడు నిలిచింది. తమిళనాడు అథ్లెట్లలో బాలురు 287, బాలికలు 316 చొప్పున పాయింట్లు సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో తెలంగాణ, అండర్-16, 18, 20 విభాగాల్లో తమిళనాడు అథ్లెట్లు మొదటి స్థానాల్లో నిలిచారు. అండర్14, 16, 20 విభాగాలోల తమిళనాడు విజయం సాధించగా అండర్-18లో కర్ణాటక మొదటి స్థానాన్ని దక్కించుకుంది.

ప్రతి జోన్‌కూ ఒక సింథటిక్ ట్రాక్ : రవినాయుడు

అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో క్రీడా సదుపాయాలు కల్పించడంతోపాటు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో

ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ నుండి జరుగుతున్న 36వ దక్షిణ మండల జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు గురువారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రవినాయుడు మాట్లాడుతూ క్రీడల వర్సిటీగా ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ మాదిరిగా రాష్ట్రంలో ప్రతిజోన్‌కు ఒకటి చొప్పున ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రముఖ అథ్లెటిక్ ఎర్ర జ్యోతి ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు లభించిదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో, గుర్తించడంలో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ముందంజలో ఉందని అభినందించారు. ఇదిలా ఉండగా పోటీలకు ఆంధ్రప్రదేశ్, కేరళ, 2లో

అథ్లెటిక్స్ ఓవరాల్‌ఛాంప్ తమిళనాడు

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక, లక్షద్వీప్, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి 721 మంది క్రీడాకారులు హాజరైనట్లు ఏపీ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ ఆకుల రాఘవేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల గౌతం కిరణ్ తెలిపారు. వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన అథ్లెట్లకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ అందించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ఒఎస్‌డి డాక్టర్ వెలగా జోషి, టెక్నికల్ డెలిగేట్ డాక్టర్ రాయల్ జాన్, విశ్వవిద్యాలయ యోగా కోర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సూర్య నారాయణ, వర్సిటీ సిఎస్ఆర్ విభాగ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ మండూరి వెంకటరమణ, మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

21 వాటర్ ప్లాంట్లు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

వాసవి వాటర్ ప్లాంట్, నెహ్రు నగర్‌లోని ఆర్‌కె వాటర్ ప్లాంట్, నగరాలలోని స్వాతి అండ్ ఫుడ్ వాటర్ ప్లాంట్, స్తంబాలగరువులోని ఎలైన్‌ఫ్రెష్ వాటర్, మద్దిరాల కాలనీలోని పరమేష్ హోల్‌సేల్, సంపత్ నగర్‌లోని నరేష్ షాప్, కొబాల్ట్‌పేటలోని ఉమర్ బాషా ఫ్లేవర్డ్ వాటర్, పలకరూరులోని ఎన్.టి.ఆర్ సుజల ప్లాంట్, హిమని నగర్‌లోని సరస్వతికష స్టోర్, బుడంపాడులోని స్టెన్‌లెస్ స్టీల్ స్టోరేజ్ ట్యాంక్, ఏటుకూరులోని మేఘనషాప్, లాల్‌పురం రోడ్డు 76వ సచివాలయం దగ్గరలోని ప్లాంట్లు సీజ్ అయిన జాబితాలో ఉన్నాయి.

బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి ఊయడం నిషేధం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పండిట్ దీన్ దయాళ్ జయంతి సందరభంగా నరసరావుపేట పురపాలక సంఘ ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నుండి సత్తెనపల్లి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్ శ్రమదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు పాల్గొని శ్రమదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను, బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం, తగులబెట్టడం, ఉమ్మి వేయడం పూర్తిగా నిషేదమని చెప్పారు. వర్తక వాణిజ్య, వ్యాపార, వినియోగదారులు, తోపుడు బండ్లు, టీ షాపులు, టిఫిన్ సెంటర్స్ వారు పట్టణ పరిశుభ్రత కోసం సహకరించాలని కోరారు. అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

రావినూతల యేసు పాదంకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం

ప్రజాశక్తి చేబ్రోలు : చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకులు రావినూతల యేసు పాదంకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం . ఈయనకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఈ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. విజయవాడ పి.బి సిద్ధార్థ కళాశాల రసాయన శాస్త్ర విభాగ అసోసియేట్ అధ్యాపకులు డాక్టర్ డేవిడ్ రాజ్ పర్యవేక్షణలో రసాయన శాస్త్ర సంబంధించిన "మాలిక్యులర్ ఇంటరాక్షన్ ఆఫ్ డ్రగ్ ఇన్ ఆక్వాస్ సొల్యూషన్ థర్మో ఫిజికల్ అండ్ మాలిక్యులర్ డైనమిక్ సిమ్యులేషన్ స్టడీస్ ఆన్ మెమంటైన్ డోర్జాలా మైండ్ అండ్ మాక్సి ఫ్లాక్సాసిన్ హైడ్రోక్లోరైడ్" అనే అంశము పైన సిద్ధాంత గ్రంథం సమర్పించారు . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి శ్రీదేవి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

సమస్యలను పరిష్కరించకుంటే రణమే

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

గిన్నిస్ బుక్ రికార్డుల కోసం యోగాంధ్ర, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు, స్వచ్ఛ పక్వాడా వంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులపై రుద్దుతూ బోధనా సమయాన్ని హరిస్తున్నారని చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 90 పనిదినాల్లో నెల రోజులపాటు వివిధ కార్యక్రమలు చేయించారని, ఈ విధంగా ఉంటే బోధన ఎలా మెరుపడుతుందని ప్రశ్నించారు. అసెస్‌మెంట్ పుస్తకాలతోనే ఉపాధ్యాడు కుస్తీ పడుతున్నారని, బోధనకు సమయం సరిపోవట్లేదన్నారు ఈ ప్రభుత్వం ఏకోపాధ్యాయ పాఠశాలలు 25 శాతం నుండి 45 శాతానికి పెరిగాయని అన్నారు. ఒకవైపు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ నో అడ్మిషన్ బోర్డులు పెట్టే పరిస్థితి రావాలని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. పిల్లలకు ఎబిసిడిలు నేర్పించే సమయం ఇవ్వకుండా కోడింగ్, ఎఐ విద్య అందిస్తామని ప్రభుత్వం చెబుతోందని ఎద్దేవ చేశారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధన చేస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1998, 2008 డిఎస్సీ ఎమ్‌టిఎస్ ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ప్రపంచ బ్యాంకు సంస్కరణలను సాగనివ్వబోమన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణమే యుటిఎఫ్ ధ్యేయమన్నారు. సభలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, కుసుమ కుమారి, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు, ఎపిఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, యుటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

చీరాల రోడ్డులో ప్రమాదకర మలుపు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో కళామందిర్ సెంటర్ మీదుగా చీరాల వెళ్లే రహదారి నరసింహ స్వామి గుడిమలుపు రోడ్డు అంతా పూర్తిగా దెబ్బతింది. ఇప్పటికే సగం రోడ్డు కోతకు గురై గుంతలు పడ్డాయి. జాతీయ రహదారుల శాఖ, పురపాలక సంఘం సమన్వయంతో ఈ సమస్యను పరిష్కరించాలి. రహదారికి ఒకవైపు నివాస గృహాలున్నా సైదు కాల్వలు లేకపోవడతో నీరు నిలిచి రోడ్డు దెబ్బతింటోంది. అంతే కాకుండా వాహనాల టైర్ల కింద రాళ్లు పడి అవి ఇళ్లల్లోకి వెళ్తున్నాయి. ఈ సమస్యను సత్వర పరిష్కరించాలని స్థానికులు, వాహనదార్లు కోరుతున్నారు.

తండ్రీకూతుళ్ల మృతి విచారకరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండల పరిదిలో గల బొప్పుడి వద్ద గురువారం తెల్లవారు జామున కారు ప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతిపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విచారం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రి వైద్యసిబ్బందికి ఆదేశించారు. ప్రమాదానికి గురైన వారు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు బంధువులు కావడంతో ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేయాలని పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు.

స్వచ్ఛ మండలానికి సహకరించండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్వచ్ఛ మండలంగా ప్రత్తిపాడును తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎంపిడిఒ శివపార్వతి కోరారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో గురువారం స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. డిప్యూటీ ఎంపిడిఒ షఫీ, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

క్షతగాత్రునికి అండగా రోటరీ క్లబ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుద్ఘాతంతో గాయపడిన బాలుడికి రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం అండగా నిలిచింది. మంగళవారం సుందరయ్య నగర్‌కు చెందిన తొమ్మిదేళ్ల బ్లెస్సింగ్ పాల్ ఇంటి వద్ద తెగివున్న 12కె వి వైర్లు తగిలి ఒళ్లంతా కాలిపోయిన విషయం తెలిసిందే. రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సభ్యులు విరాళాలు కోరుతూ తమ గ్రూపు ద్వారా పలువురికి సందేశం పంపించారు. స్పందించిన గ్రూపు సభ్యులు సుమారు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించగా ఈ మొత్తాన్ని బ్లెస్సింగ్ పాల్ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. విరాళాలు ఇవ్వదలిచినవారు 9949662973 సెల్ నంబరును సంప్రదించాలని క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ కోరారు.

పరకామణిలో వైసిపి రూ.వందల కోట్ల దోపిడీ : ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - తెనాలి

గత ఐదేళ్ల వైసిపి పాలనలో అందరూ దొంగలేనని, జగన్ అధికారంలో ఉండగా తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను ఇష్టానుసారం దోచుకున్నారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ మార్కెట్ వద్ద గురువారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో టిడిపి శ్రేణులు 'మహాపాపం' పేరిట నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పరకామణిలో వైసిపి నేతలు రూ.వందల కోట్లను దోచుకొని మహా పాపం చేశారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంకు భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను జగన్ నేతృత్వంలో అప్పటి ఛైర్మన్ దోచాడన్నారు. నిరసనలో కౌన్సిలర్లు బి.అరుణ, బ్రహ్మేశ్వరరావు, నాయకులు జె.మహేష్, కుద్దూస్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వర్సిటీలో ఫార్మసిస్టుల దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో గురువారం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం నిర్వహించారు. ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రమీల రాణి 'థింక్ హెల్త్,థింక్ ఫార్మసిస్ట్' అంశంపై మాట్లాడారు. ఫార్మసిస్టులు దినోత్సవం సందర్భంగా ఫార్మసీ కళాశాలలో డాక్టర్ డి రవి శంకర్ రెడ్డి, డాక్టర్ యు అన్నపూర్ణ, డాక్టర్ కె.సుజనా, డాక్టర్ ఎస్‌కె.మస్తానమ్మ, డాక్టర్ కేఈ ప్రవళిక, డాక్టర్ ఎం.గాయత్రి రమ్య, డాక్టర్ కె.విజయ్ కిషోర్, డాక్టర్ పి.రవి, ప్రొఫెసర్ కె.తేజో మూర్తి, ప్రొఫెసర్ డి.జ్యోతిర్మయి, గెస్ట్ ఫ్యాకల్టీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఫార్మసిస్టు ఓత్‌ను ప్రతిజ్ఞ చేయించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని నారకోడూరులో ఎరువులు, పురుగు మందులు దుకాణాలపే మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని గురువారం తనిఖీ చేశారు. ఎంఆర్‌పి కంటే ఎక్కువగా ధరలకు విక్రయిస్తే దుకాణదార్లపై చట్టపరమైన ఖటీన చర్యలు తీసుకుంటామన్నారు.

చిన్నారులకు శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు.

దసరా సెలవులను పురస్కరించుకుని స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నుండి పిల్లలకు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జరిగింది. శిబిరాన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు మోహనరావు ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో ఆటలు, పాటలు, లెక్కలు, ఇంగ్లీషు, సైన్స్, జనరల్ నాలెడ్జి లాంటివి నేర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణ అలవరుచు కోవడం ద్వారా ఉత్తములుగా ఎదగొచ్చని చెప్పారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి సందర్భంలోనూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని జీవితంలో ఎదగాలని అన్నారు. నైతిక విలువలు పెంచుకున్నప్పుడే అది సాధ్యపడుతుందని చెపాపరు. విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ తెలియని విషయాలు ఆసక్తిగా తెలుసుకోవడం నేర్చుకున్నప్పుడే పరిపూర్ణ మానవుడుగా ఎదుగుతారన్నారు. ప్రతి దాన్ని పరిశీలించడం చేర్చుకోవాలన్నారు. మొదటి రోజు క్యారమ్స్, చెస్, చైనీస్ చెక్కర్ గురించి నేర్పించారు.

పథకాల పోస్టర్లు పెట్టండి..

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని అన్నపర్రు గ్రామ సచివాలయాన్ని తహశీల్దార్ ఎస్.హేనా ప్రియ గురువారం తనిఖీ చేశారు. పనితీరు మెరుగు పరచుకోవాలని ఉద్యోగులకు సూచించారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము గురించి ప్రజలలో చైతన్యం కలిగించాలన్నారు. సచివాలయం ఆవరణను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియడానికి వీలుగా సచివాలయం వద్ద పోస్టర్లు అంటించాలన్నారు.

ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తికి వర్సిటీలో ఘన నివాళి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ప్రసిద్ధ తత్వవేత్త, విద్యావేత్త, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ కె.సచ్చిదానంద మూర్తి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ కె. సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ ఆఫ్రో-ఆసియన్ ఫిలాసఫీస్ ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సభాధ్యక్షులు డైరెక్టర్ ఆచార్య ఎం.త్రిమూర్తి రావు మాట్లాడుతూ ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి ఆఫ్రో-ఏషియన్ స్టడీస్ రంగంలో ప్రణాళికాత్మక పరిశోధనలు చేసి, ఆసియా-ఆఫ్రికా దేశాల తాత్విక, సాంస్కృతిక సంబం ధాలను లోతుగా విశ్లేషించారని, ఆయన ఆలోచనలు కేవలం అకడమిక్ స్థాయికి పరిమితం కాకుండా, అంతర్జాతీయ సౌభ్రాతృత్వం, మానవతా విలువలు, సాంస్కృతిక సమగ్ర తకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి భారతీయ తాత్విక ఆలోచనలు ఆధునిక సమాజానికి మార్గదర్శకమని, ఆయన పరిశోధనలు ఆఫ్రో-ఏషియన్ స్టడీస్ రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య ఆర్.శివరామ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్ బౌద్ధశాస్త్ర విభాగ ఆచార్యులు ఉదయకుమార్ ఆచార్య స్వరూపరాణి ఓఎస్‌డి ఆచార్య ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్.రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్.లింగరాజు, పిజి పరీక్షల సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు, సిడిసి డీన్ ఆచార్య రవికుమార్, ఆచార్య వై.అశోక్ కుమార్, డాక్టర్ రాజు, డిఇ ఎన్.వెంకటేశ్వరావు, సిఇ ఎ.శివప్రసాద్, నోడల్ ఆఫీసర్ ఆర్. ప్రకాష్, ఉద్యోగ సంఘ నాయకులు వై.రాధాకృష్ణ, డాక్టర్ ఎం.వెంకటరమణ, సాయిరాం, డాక్టర్ బి.కోటి యాదవ్, ప్రబాకర్, సుబ్బారావు పరిశోధకులు డాక్టర్ నాగేశ్వరరావు, గుప్తా, రమా కాంత్, క్రాంతి, బౌద్ధశాస్త్ర విభాగ విద్యార్థు లు పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సచ్చిదానంత మూర్తి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

అంబేద్కర్ చైర్‌తో యూనివర్సిటీ అఫ్ డెమోక్రసీ ఫౌండేషన్ ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్‌తో కాకినాడలోని యూనివర్సిటీ ఆఫ్ డెమోక్రసీ ఫౌండేషన్ ఎంఓయూ కుదుర్చుకుంది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎన్యూ ఇన్చార్జి విసి ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టార్ ఆచార్య ఆర్ శివరాం ప్రసాద్, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం అంబేద్కర్ ప్రొఫెసర్ ఆచార్య వై. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆఫ్ డెమోక్రసీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జి. అబ్బయ్య, సెక్రటరీ డాక్టర్ ఏ. శ్రీనివాస్, మెంటార్ డాక్టర్ కె.కృష్ణమోహన్‌లు ఎం ఓ యు పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ ఎంఓయు ద్వారా సామాజిక బాధ్యతను సమాజంలోకి తీసుకెళ్లే విధంగా రెండు సంస్థలు కలిసి వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ డెమోక్రసీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జి.అబ్బయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆచార్య అశోక్ కుమార్, ఎఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య యం. త్రిమూర్తి రావు, అంబేద్కర్ చైర్ సిబ్బంది డాక్టర్ వి .శ్రీనివాస్, పరిశోదకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బైక్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

బైక్‌ను కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. ఈ సంఘటన వంకాయలు పాడు జాతీయ రహదారిపై జరిగింది. చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వెళుతున్న కారు యడ్లపాడు మండలం వంకాయలు పాడు జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొంది. ప్రమాదంలో బైక్ ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కెఎంసి వైద్యశాలకు తరలించారు.

అధ్వానంగా తక్కెళ్లపాడు డొంక రోడ్డు

ప్రజాశక్తి - పెదకాకాని

నిత్యం రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగించే పెదకాకాని నుండి తక్కెళ్ళపాడుకు వెళ్లే డొంక రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పూర్తిగా పాడైపోయింది. ఈ మార్గంలో వెళ్లే రైతులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. రైతు, రైతు కూలీల ఇబ్బందులను గుర్తించి రోడ్డు నిర్మించాలని రైతులు ఉయ్యూరు జగన్ మోహన్ రావు, తాతినేని తులసీమోహన్, షేక్ నన్నే, ఆకుల సాయి, ముసలయ్య, పున్నారావు, వెంకటేశ్వర రావు కోరారు.

అధ్వానంగా ఉన్న రహదారి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

IA No : 85/2025
IA No : 86/2025
IN
OS No : 77/2024

వేమూరి నాగేశ్వరరావు .... పిటిషనర్

మరియు

విజయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్ట్‌నర్ ఇమ్మడిశెట్టి వెంకటరత్నం వగైరాలు ..... రెస్పాండెంట్స్

To

R4) కొత్త వెంకట మల్లికార్జునరావు
తండ్రి కోటేశ్వరావు, ప్రొప్రయిటర్ మెసర్స్ KKR కాటన్ కంపెనీ, ప్లాట్ నెంబర్: F.1,
C/o పరమేశ్వరి ఇండస్ట్రీస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,
అమరావతి రోడ్, గుంటూరు.

పైనెంబరు రెండు పిటిషన్లలో నాలుగవ రెస్పాండెంట్ అయిన మీకు గౌరవ కోర్టు వారు సమన్లు పంపించిననూ మీకు ముట్టనందున పిటిషనర్ యొక్క అభ్యర్థన మేరకు కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. సదరు ఉత్తర్వు ప్రకారం మీరు తేది:08-10-2025న ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గాని మీ అద్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 08-10-2025

ఇట్లు
శిరిగిరి సరళ
వాది తరపు అడ్వకేట్
ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 77/2024

వేమూరి నాగేశ్వరరావు .... వాది

మరియు

విజయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్ట్‌నర్ ఇమ్మడిశెట్టి వెంకటరత్నం వగైరాలు ..... ప్రతి వాదులు

To

D4) కొత్త వెంకట మల్లికార్జునరావు
తండ్రి కోటేశ్వరావు, ప్రొప్రయిటర్ మెసర్స్ KKR కాటన్ కంపెనీ, ప్లాట్ నెంబర్:F.1,C/O పరమేశ్వరి ఇండస్ట్రీస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,
అమరావతి రోడ్, గుంటూరు.

పై నెంబరు దావాలో నాలుగవ ప్రతివాది అయిన మీకు గౌరవ కోర్టు వారు సమన్లు పంపించిననూ మీకు ముట్టనందున పిటిషనర్ యొక్క అభ్యర్థన మేరకు కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వు ప్రకారం మీరు తేది 08-10-2025న ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గాని మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 08-10-2025

ఇట్లు
శిరిగిరి సరళ
వాది తరపు అడ్వకేట్
ఒంగోలు

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISON), NARASARAOPET

O.S. No. 24/2025 : I.A. No. 129/2025

Between:
P.V.M. Sarath Babu .... వాది

Vs

M/s Sai Sadana Chit Fund (P) Ltd.
rep by its Director, Paladugu Pulla Rao,
& another .... ప్రతివాదులు

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాదులపై ప్రామిసరీ నోటు దావా దాఖలు చేసి ప్రతివాదులకు ఎన్నిసార్లు బేటా కట్టినను, ఉండి కూడా కోర్టు నోటీసులు తీసుకోకుండా నిరాకరించుచున్నారు. ఆ తదుపరి శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ప్రతివాదులకు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద పై పేపరు పబ్లికేషన్ ఇవ్వమని పేపరులో పబ్లిష్ చేయమని ఆర్డరు ఇచ్చియున్నారు. సదరు పై కేసు O.S. No. 24/2025 మరియు I.A. No. 129/2025 ది. 16-10-2025 న వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజు మీరుకానీ మీ తరఫు అద్వకేటు గారు గానీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 16-10-2025
ఉదయం 10-30 గం.లకు

Mamillapalli Srinivasa Rao,
B.A. B.Ed., LL.B.,
Shaik Affijunnisa, B.Sc., LL.B.,
Advocatesm,
Narasaraopet
Cell : 8919666601, 9948125114

డాక్యుమెంట్ పోయినవి

యావన్మందికి తెలియజేయునది ఏమనగా పలనాడు జిల్లా పిడుగురాళ్ల మండలం, వీరాపురం గ్రామస్తుడైన కడియాల రామారావు తండ్రి నరసయ్య అను నేను వీరాపురం గ్రామం నుండి పిడుగురాళ్ల ఎమ్మార్వో ఆఫీస్ కు నా మోటార్ సైకిల్ పై వస్తున్న క్రమంలో పిడుగురాళ్ళ సబ్ రిజిస్టర్ వారిచే జారి చేయబడిన నా యొక్క పొలం ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1017/1994 మార్గ మధ్యలో ఎక్కడో పడి పోయినది. కావున ఎవరికైన దొరికిన యెడల ఈ నెంబర్ కు ఫోన్ చేసి ఇవ్వగలరు సెల్ నెం. **8520024728,** ఇచ్చిన వారికీ తగిన పారితోషకం కలదు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P.No.1593/2012 and
I.A.No.1339/2024, I.A. No.404/2018

బిట్వీన్:
షేక్ మక్బాల్ (Shaik Maqbul) ... పిటీషనరు

మరియు

కె.రెమీన (Remeena) వగైరాలు ...రెస్పాండెంట్లు

టు,

R1 : కె.రెమీన , భర్త.మల్లికార్జున రావు, నివాసం. వెంకట కృష్ణాపురం, నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
(ఆటో ఓనర్, AP 07 TU 0340)

పై నెంబరు ఒ.పి.లో మరియు సదరు ఒ.పి.లోని ఐ.ఎ.నెంబర్లు 1339/2024 మరియు 404/2018 పిటీషనులలో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.15-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉదయం 10-30గం.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:15-10-2025

వింత రవి సంజీవరెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION) :: GUNTUR
OS No: 85/ 2023

Between:
State Bank Of India,SMEC Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff

And

Shaik Kaleem ...Defendant

To,
Shaik Kaleem, S/o.Babu, # 17-2-3-334/A (Old) 65-18-1711 (New), 2nd Line, Golusukondalarao Nagar, Anandaraopeta, Guntur .

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 29-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:29-10-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION) :: GUNTUR
OS No:1290/ 2024

Between:
State Bank Of India,SMEC Guntur,Rep.by it's Chief Manager....Plaintiff

And

Sravanthi Sivalanka, Proprietor Sravanthi Kirana and General Stores……Defendant

To,
Sravanthi Sivalanka, Proprietor Sravanthi Kirana and General Stores, R/o. # 18-25/1, Lakshmi Narasimhapuram, Vengalayapalem, Ankireddypalem, Guntur.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 29-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:29-10-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్ ,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్ , గుంటూరు.

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.116/2020 ఇన్ ఒ.యస్.నెం.589/2004

బిట్వీన్:
ఒంటెద్దు(బొమ్మా రెడ్డి) సుందరమ్మ ...డి.హెచ్.ఆర్.

మరియు

వుయ్యూరు బ్రహ్మ రెడ్డి (డైడ్) వగైరాలు....జె.డి.ఆర్స్.

టు,
2వ జె.డి.ఆర్.
వుయ్యూరు శ్రీకాంత్, తండ్రి.లేటు బ్రహ్మరెడ్డి,
3వ జె.డి.ఆర్: వుయ్యూరు జగదీష్ రెడ్డి,
తండ్రి.లేటు బ్రహ్మ రెడ్డి,
4వ జె.డి.ఆర్.: వుయ్యూరు విష్ణువర్ధన్ రెడ్డి,
తండ్రి.లేటు బ్రహ్మరెడ్డి,
అందరి నివాసం : నంబూరు (గ్రామం & పోస్ట్), పెదకాకాని మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్స్ అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.07-10-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:07-10-2025

Chaanukyas "Fight for Right"
Srinivasa Rao G.CH.
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
పట్టాభిపురం, గుంటూరు, సెల్:98496 58005

Suit Summons
IN THE COURT OF THE HON'BLE VI ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION) :: GUNTUR
OS No: 1870/ 2022

Between:
Syndicate Bank, Presently Canara Bank, Mutluru Branch, Guntur Dt.Rep.by it's Beanch Manager. ...Plaintiff

And

Chikati Sivaiah & Another ....Defendants

To.
D-1 : Chikati Sivaiah, S/o. Venkateswarlu, R/o. Mutluru(Vil), Vatticherukuru (Md), Guntur Dt.
D-2 : Thotakura Papaiah, S/o. Ankamma, R/o.Door No.14-119, Mutluru(Vil), Vatticherukuru(Md), Guntur Dt.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 15-10-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:15-10-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

ఆపదలోనూ సాగవ్వని అపరాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

- వాణిజ్య పంటల్లో నష్టాలతో సాగుకు రైతుల జంకు
- ఖాళీగానే సగానికిపైగా పొలాలు
- ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం కరువు

వ్యవసాయ మంటే ప్రత్తి, శనగ, పొగాకు, మిర్చి పంటలే అనే విధంగా పరిస్థితి మారింది. పోనీ ఈ పంటలేసినా సరైన ఆదాయాలు లేకపోగా నష్టాలు వస్తుండడంతో సాగుకు రైతులు జంకుతున్నారు. మండలంలో గతంలో 800-1200 ఎకరాల్లో పత్తి సాగయ్యేది. ప్రస్తుతం 2500 ఎకరాలకు పెరిగింది. మిర్చికూడా ఇదే స్థాయిలో ఉంది. పొగాకులో ఆదాయం వస్తుందని 500 ఎకరాల నుండి ఏకంగా 5500 ఎకరాలకు పెంచారు. అదికూడా నష్టాల మూటనివ్వడంతో ఇప్పుడు ఏమీ పాలుపోని స్థితిలో రైతులున్నారు.

కంది, మినుము, పెసర, సజ్జ, జొన్న తదితర అపరాలు, ఉల్లి, గనిశగడ్డలు, పామాయిల్, సోయాబీన్, ఆముదాలు, ప్రొద్దు తిరుగుడు, పూలతోటలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఒకప్పుడు సాగు చేసేవారు. ముఖ్యంగా మురికిపూడి, కావూరు, వేలూరు, మానుకొండువారిపాలెం, యడవల్లి, బొప్పుడిలో వీటి సాగు గణనీయంగా ఉండేది. పొలం గట్ల వెంటకూడా రెండు మూడు సాళ్లలో తీగజాతి పంటలేసుకునేవారు. అనంతరం వాణిజ్య పంటల వెల్లువలో ఎక్కువ మంది పత్తి మిర్చి, శనగ, పొగాకు సాగు మొదలుపెట్టారు. ఒక్కో రైతు పదేసి ఎకరాల చొప్పున సాగు చేశారు. క్రమక్రమంగా ఈ పంటల సాగులోనూ వరుసగా నష్టాలు ఎదురవడంతో ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అయితే ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేయాలని ప్రభుత్వాల సూచనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఇందుకు తగినంత ప్రోత్సాహం లేకపోవడం ఒకకారణం కాగా రైతులకు సంబంధిత సిబ్బంది అవగాహన కల్పించడంలో లోపం, మార్కెటింగ్ సదుపాయాలు సరిగా లేకపోవడం కూడా రైతులను సాగుకు నడిపించడం లేదు. సాధారణంగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో అపరాల సాగుకు అవకాశం ఉంటుంది. అయితే మండలంలో ఇప్పటి వరకు ఒక్క ఎకరాలో కూడా అపరాలు సాగు చేయలేదు. మరోవైపు సగానికిపైగా పొలాలు ఖాళీగా ఉన్నాయి. ఒకవైపు ఆపదలో ఉన్న రైతులు పెట్టుబడి తక్కువగా ఉండే అపరాలైనా సాగు చేస్తే మంచిదని, నీటి అవసరం తక్కువతోపాటు దిగుబడులు కాస్త తక్కువగా ఉన్నా నష్టాల భారం తక్కువని, ఆదాయాలు రావడానికీ అవకాశం ఉంటుందని వ్యవసాయ నిపుణులంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చొరవతీసుకుని రైతుల్లో అవగాహన పెంచాలని, రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తే ప్రోత్సాహంగా ఉంటుందనే సూచలొస్తున్నాయి.

గేట్లన్నీ తెలిచి నీరు విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది. దీంతో గురువారం సాగర్ ప్రాజెక్ట 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 5 అడుగుల వరకు, 4 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,28,330 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 2,93,744 క్యూసెక్కులు వస్తుండగా సాగర్ నుండి మొత్తం ఔట్‌ఫ్లోగా 2,73,169 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడికాల్వకు 9,019 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,130, ఎస్ఎల్‌బిసికి 2,400, వరద కాల్వకు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.70 అడుగుల వద్ద ఉంది. ఇది 303.9495 టీఎంసీలకు సమానం.

వర్సిటీ కబడ్డీ జట్టుకు ఎస్‌కెబిఆర్ విద్యార్థి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 23, 24 తేదీల్లో జరిగిన ఇంటర్ కాలేజీ కబడ్డీ పోటీల్లో మాచర్ల శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పి.అజయ్‌కృష్ణ ప్రతిభ చూపి వర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడు. బికాం కంప్యూటర్ మొదటి సంవత్సరం చదువుతున్న అజయ్‌కృష్ణను ప్రిన్సిపాల్, డాక్టర్ జె.లక్ష్మీకుమారి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పీడీ బి.సీతయ్య, అధ్యాపకులు అభినందించారు.

డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకు కమలారామ్ ఎంపిక

ప్రజాశక్తి - వినుకొండ

రచయిత, కవిరత్న, నంది అవార్డ్ గ్రహీత, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య వేదిక గౌరవ అధ్యక్షులు కమలా రామ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు - 2025కు ఎంపికైనట్లు డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు తెలిపారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో వచ్చేనెల 12న అవార్డును ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాలి

ప్రజాశక్తి - క్రోసూరు : మండల కేంద్రమైన క్రోసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ గురువారం తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరును పరిశీలించారు. ఫేషియల్ రికగ్నేషన్ సిస్టం (ముఖ ఆధారిత) ద్వారా సిబ్బంది హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు ఎక్కువ మంది చేయించుకునేలా కృషి చేయాలన్నారు. గర్భిణులు, పిల్లల సర్వీసులను ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో ప్రతిరోజూ నమోదు చేయాలని, రోగులందరి రికార్డులను ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. వైద్యాధికారి గఫ్రున్, ఆరోగ్య విస్తరణా ధికారి ఎస్.శాంసన్, ఫార్మసిస్ట్ ఫాతిమా, స్టాఫ్‌నర్స్ రాజ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ శివుడు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

నకరికల్లులో ఆట్యా-పాట్యా రాష్ట్రస్థాయి పోటీలు

ప్రజాశక్తి - నకరికల్లు

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

ఆట్యా-పాట్యా 12వ రాష్ట్రస్థాయి పోటీలను స్థానిక వంగ వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. బాగా రాణించి మంచి పేరుతోపాటు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవడం ద్వారా భవిష్యత్‌కు బాటలేసుకోవాలని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్‌ను రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచడం క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. క్రీడల్లో రాణించే క్రీడాకారులకు రాత పరీక్షల్లోనూ రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందని, చదువు ఎంత ముఖ్యమో క్రీడలూ అంతే ముఖ్యమని చెప్పారు. మైదానాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. తానుకూడా క్రీడాకారుణ్ణేనని, క్రీడాకారుల ఇబ్బందులు తనకు తెలుసని అన్నారు. ఇదిలా ఉండగా పోటీలకు 20 జిల్లాల నుంచి సుమారు 700 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆట్యా-పాట్యా సీఈవో ఆర్‌డి.ప్రసాద్, జిల్లా అధ్యక్షులు చింతా సామ్రాజ్యం, ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ సీఈవో దాసరి కోటేశ్వరరావు, పీడీలు పుల్లయ్య, రూన్నీ, జానకి రామయ్య, చినబాబు, పెదబాబు పాల్గొన్నారు.

కౌలురైతులకు రుణాలివ్వండి

యూనియన్ బ్యాంక్ మేనేజర్‌తో చర్చించిన పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కౌలురైతులకు రుణాల మంజూరుపై నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణతో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు గురువారం చర్చించారు. కౌలు రైతులకు, జాయింట్ లైబిలిటీ గ్రూపులకు జెజిఎల్ పెట్టుబడి సహాయం కింద రుణాలు మంజూరు చేయాలని కోరారు. బ్యాంక్ మేనేజర్ స్పందిస్తూ అర్హత ఉన్న ప్రతి కౌలు రైతుకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో నరసరావుపేట వ్యవసాయ సహాయకులు కెవి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి, వ్యవసాయ విస్తరణాధికారి కె.బ్రహ్మయ్య, సహాయకులు సుభాని పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలతోనే కుటుంబాలు ఛిన్నాభిన్నం

ప్రజాశక్తి-ఈపూరు

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన

ఆరోగ్యకరమైన మహిళలతోని బలమైన కుటుంబం సాధ్యమని డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమస్యలతో అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్, మత్తు వైద్యులు లేరని రెండు నెలల్లో నియామకానికి కృషి చేస్తామని చెప్పారు. ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించగా స్థానికులు 10 యూనిట్ల రక్తదానం చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. సూపరింటెండెంట్ కె.హేమలత, టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఆర్.జగ్గారావు, నాయకులు పి.వెంకటేశ్వర్లరెడ్డి, సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, సర్పంచ్ జి.శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసి బి.కన్నయ్య, కె.కోటేశ్వరరావు, బి.సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంఎఎం కళాశాలలో ఘనంగా ఫార్మసిస్ట్స్ డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎంఎఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలోలో గురువారం వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే వేడుకలు గురువారం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ ఫార్మసిస్ట్ అంటే కేవలం మందులిచ్చే వారే కాదని, రోగుల ఆరోగ్య పరిరక్షణ, సరైన ఔషధాల వినియోగం, కొత్త ఔషధ పరిశోధనలో ఆరోగ్య అవగాహన కల్పించడంలో ముఖ్యపాత్ర పోషిస్తారని చెప్పారు. ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలు, ఉన్నత చదువులపై ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డాక్టర్ ఎస్.రాజిని, డాక్టర్ నాగలక్ష్మి, షాలేరాజు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు కృష్ణవేణి విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 23, 24 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాల పురుషుల కబడ్డీ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి బ్రాంజ్ మెడల్ సాధించారని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. తమ విద్యార్థులు కె.నాగసుబాష్‌రెడ్డి, బి.విజయ్ కుమార్ వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని, వీరు వచ్చేనెల 4-8 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెల్గాం రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల కబడ్డీ పోటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. తమ విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నామని, అనుభవం కలిగిన పీడీ ద్వారా శిక్షణిపిస్తున్నామని వెంకటేశ్వర్లు చెప్పారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సాధించారన్నారు. ఎంపికైన వారిని పీడీ ఈదర ఆదిబాబు, కోచ్ ఎస్.కె మహమ్మద్ అభినందించారు.

సుందరయ్య కాలనీవాసుల నిరసనలో మాట్లాడుతున్న నన్నపనేని శివాజి

ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న

పేదల ఇళ్లకు పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని : ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని స్థానిక సుందరయ్య కాలనీలో గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి బి.బాబురావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వం భూముల్లో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వలేదని ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న సుందరయ్య కాలనీ, స్వర్ణపూరి కాలనీ, ఎస్టీ కాలనీ, వడ్డెర కాలనీ ఎన్టీఆర్ కాలనీ జనార్స్ ఫర్ కాలనీ లలో పేదలకు పట్టాలు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే చెప్పినా ఇండ్ల పట్టాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగిపోయేలాగా సమస్య పరిష్కరించలేదని వెంటనే ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలు ఇస్తాము అని చెబుతున్నప్పటికీ మండలంలో ఎక్కడ ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బురదగుంట సాంబయ్య కే రాఘవయ్య సుందరయ్య కాలనీ వాసులు షేక్ రహిమునిషా. ఆర్ కృష్ణకుమారి. కె తిరుపతమ్మ. షేక్ మీరాబి. ఆర్ వెంకట రమణ. పి ఏసు పాదం. జి రామయ్య. తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు, కాలనీవాసులు

హౌసింగ్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలం గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీలో అంతర్గత రోడ్లు మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో వి విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి కాలనీ వాసులు మాట్లాడారు. ప్రభుత్వం ఇళ్లస్థలం ఇంటి నిర్మాణానికి సహాయం చేసిందని సంతోషపడాలో వసతులు లేక అవస్థలు పడుతూ విచార పడాలో అయోమయంలో ఉన్నామని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో బురదతో నడక నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం దోమల మందు చల్లే నాధుడు కూడా లేరని తెలిపారు. తాచుపాములు వంటి విష పురుగులతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటు కాలం గడుపుతున్నామని చెప్పారు. ఆరు గంటల దాటితే మహిళలు బాలికలు బయటికి రాలేకపోతున్నారు. రోడ్లకు తాత్కాలికంగా గ్రావెల్ తోలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుతో మాట్లాడి గడ్డి మందు కొట్టాలని, లైట్లు మాడిపోయిన చోట లైట్లువేయించే విధంగా చర్యలు తీసుకుంటామని సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో శ్రీలత దర్గా రెహనా పద్మ యశోద షేక్ బాషా ఎం నాగరాజు పాల్గొన్నారు.

ట్రాలీలో ప్రయాణించిన సేఫ్టీ కమిషనర్

రైల్వే లైనును పరిశీలించిన సేఫ్టీ కమిషనర్

ప్రజాశక్తి-దుగ్గిరాల

విజయవాడ నుండి గూడూరు వరకు నిర్మాణంలో ఉన్న మూడవ రైల్వే లైన్ నిర్మాణ పనులు విజయవాడ డివిజన్లోని పెద వడ్లపూడి నుండి గూడూరు వరకు పూర్తి అయ్యాయి. దీనితో పనుల నాణ్యత పరిశీలించే నిమిత్తం ఆ శాఖ సేఫ్టీ కమిషనర్ ఎంఎస్ మాధవి గురువారం ప్రత్యేక రైలులో దుగ్గిరాల చేరుకున్నారు. ఆమె రైల్వే స్టేషన్ మరియు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఏడు ట్రాలీలలో రైల్వే లైన్ పరిశీలనకు వెళ్లారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ మరియు ట్రాలీ లను ప్రత్యేకంగా అలంకరించారు. పనులు సక్రమంగా ఉన్నాయని ఆమె సంతృప్తి చెంది రాతపూర్వకంగా రిపోర్టు అందించిన అనంతరమే లైన్ మీద రాకపోకలు ప్రారంభమవుతాయని అధికా రులు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఎ మోహిత్ మరియు సీనియర్ రైల్వే అధికారులు రైల్వే సిబ్బంది నిర్మాణ పనులు చేపట్టిన సంస్థ ఆర్వీఎన్ఎల్ అధికారుల పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్

ఆర్‌విఆర్ జెసిలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక సేవా ధృక్పదాన్ని అలవర్చుకోవాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలాపన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో గత జులై నెలలో జరిగిన ఎం ఎస్ సి రెండవ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షలు నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. ఎంఎస్సీ ఫారెస్ట్రీ, ఎమ్మెస్సీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఫలితాలను విడుదల చేసినట్లుగా చెప్పారు.

పని గంటల పెంపుపై ముఠా కార్మికులు నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

టిడిపి కూటమి ప్రభుత్వం 10 గంటల పని విధానం బిల్లును అసెంబ్లీలో ఆమోదించటాన్ని నిరశిస్తూ స్థానిక జిటి రోడ్డులోని టింబర్ ముఠా కార్మిలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, నగర ముఠా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రం కార్మిక చట్టాలు రద్దు చేసి, ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను ఏరాష్ట్ర ప్రభుత్వమూ అమలు చేయకపోయినా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కూటమి ప్రభుత్వం అమలుకు అత్యుత్సాహం చూపిస్తుందని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రాణత్యాగాలతో సాధించుకున్న 8 గంటల పనివిధానానికి టిడిపి కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. దీని వల్ల కార్మికులపై పనిభారం పెరగటమే కాకుండా నిరుద్యోగ సమస్య పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముఠా మేస్త్రీలు బండి వెంకటేశ్వర్లు, ఉమర్ భాష, హుస్సేన్, హసన్, వలి, జానీ, రమణయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

సీతానగరంలో శ్రమదానం

ప్రజాశక్తి- తాడేపల్లి

స్వచ్ఛ ఉత్సవ్ 2025 పేరుతో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నీ సీతానగరంలో గురువారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద గల సీతానగరం ఘాట్ ను కమిషనర్ ఆలీం భాషా, అడిషనల్ కమిషనర్ శ్రీమతి శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మునిసిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, పారిశుధ్య సిబ్బంది , మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలను కలుపుకొని ఘాట్ లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద్ర డైరెక్టర్ శ్రీమతిఆరుద్ర భూలక్ష్మి, సత్యన్నారాణ, (టీడీపీ) ఇట్టా భాస్కర్ రావు, (టీడీపీ) అంబటి తిరుపతి రావు, (జనసేన) కూటమి నాయకులు,కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు వివిధ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపల్స్/టీచర్స్ మరియు సిబ్బంది పాల్గొని చెత్తలని తొలగించుటకు భారీ క్లీన్ డ్రైవ్ ఇన్ ఇండియా – గ్రీన్ ఇండియా అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కమిషనర్ ఆలిం భాష మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి వారంలో ఒక్కరోజు ఒక్క గంటయినా తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధతో శ్రమదానం చేయాలని పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై సెయింట్ ఆన్స్‌లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ బాలికల జూనియర్ కాలేజిలో మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించటానికి ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువతకు మాదకద్రవ్యాల నిరోధక ప్రాముఖ్యత గురించి, వాటి వినియోగం వల్ల వచ్చే శారీరక, మానసిక సమస్యలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అమలమేరి, ప్రిన్సిపాల్ విమలమేరీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కిట్ ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

296వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 296 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిపిఎం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకుడు కే స్టీవెన్, షైక్ సుభాని, బురగ అంకయ్య ప్రారంభించారు. దీక్షల్లో సాలి లాజర్ బాబు, పుష్ప లీల, వేమురిబ్యా, సి హెచ్ పిచ్చయ్య, డి సువర్ణకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరావు,వై సాంబ శివరావు, యహోషువ, మల్లెగురవయ్య, ఎం ఆశీర్వాదం, ఇమాంబి, శివకుమారి, రమాదేవి, దుర్గాభవాని పాల్గొన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి- తాడేపల్లి

మణిపాల్ ఆస్పత్రిలో శ్వాసనాళం వరకు వ్యాపించిన పాపిల్లరీ థైరాయిడ్ కేన్సర్‌కి విజయవంతమైన ప్రాణ రక్షక శస్త్ర చికిత్స నిర్వహించినట్లు కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వి ధర్మేంద్ర కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ విజయవాడలో ఇటీవల 52 ఏళ్ల మహిళకు శ్వాసనాళం (ట్రాకియా) వరకు వ్యాపించిన అరుదైన, సంక్లిష్టమైన పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా (పి టిసి)కేసును విజయవంతంగా శస్త్రచికిత్స ద్వారా నిర్వహించారు. రక్తంతో దగ్గు (హీమోప్టిసిస్) రావడంతో ఆసుపత్రిని సంప్రదించిన ఈ రోగికి, మొత్తం థైరాయిడ్ గ్రంథిని తొలగించడం (టోటల్ థైరాయిడెక్టమీ), మధ్య మెడ లింఫ్ నోడ్ల తొలగింపు (సెంట్రల్ కంపార్ట్‌మెంట్ నెక్ డిసెక్షన్), శ్వాసనాళం భాగం తొలగింపు (ట్రాకియల్ రిసెక్షన్) మరియు తిరిగి కుట్టివేసే (ప్రైమరీ అనాస్టమోసిస్) వంటి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించబడ్డాయి అని వివరించారు. అని అనుమానించగా, ఆపై వివరమైన ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ పరీక్షలు ఇది పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా అని నిర్ధారించాయి.పలుపరీక్షల అనంతరం ఇతర భాగాలకు వ్యాప్తి లేనందున, శస్త్రచికిత్సే ఉత్తమ చికిత్స అని తేల్చారు. ఆసుపత్రి ఆంకాలజీ, పాథాలజీ, రేడియాలజీ మరియు సర్జరీ నిపుణులు బృందం మణిపాల్ ట్యూమర్ బోర్డు సమీక్ష అనంతరం, 2024 ఆగస్టులో శస్త్రచికిత్స జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడింది. ట్యూమర్ శ్వాసనాళంలోకి విస్తరించినప్పటికీ, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యింది మరియు క్యాన్సర్ రహిత మార్జిన్లు (ఆర్ ఓ రిసెక్షన్) పొందబడ్డాయి. హిస్టోపాథాలజీ రిపోర్ట్ ప్రకారం ఇది అధునాతన దశలోని పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా అని నిర్ధారించబడింది. మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ కన్సల్టెంట్ – సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ మాట్లాడుతూ, "ఇది మేము చేసిన అత్యంత క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఒకటి. పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాలో ట్రాకియల్ ఇన్వాల్వ్మెంట్ చాలా అరుదు. శస్త్రచికిత్స నైపుణ్యంతో పాటు బహుళ విభాగాల సమన్వయం కలగలిసి పూర్తి ట్యూమర్ తొలగింపుకు, దీర్ఘకాలిక జీవనావకాశాలకు దోహదపడ్డాయి. రోగి వేగవంతంగా కోలుకోవడంలో, మా సమగ్ర క్యాన్సర్ సేవల నైపుణ్యాన్ని చూపిస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ విజయవాడ డైరెక్టర్ శ్రీ రామాంజనేయ రెడ్డి జె మాట్లాడుతూ, "అత్యంత అరుదైన మరియు అధునాతన స్థాయి క్యాన్సర్ కేసులను కూడా సుదీర్ఘ ప్రణాళిక, కచ్చితత్వం, కరుణతో చికిత్స చేయగల సామర్థ్యం మాకు ఉందని ఈ విజయం మరోసారి నిరూపించింది. మా బందం సమర్పణ భావనతో ప్రపంచస్థాయి క్యాన్సర్ సేవలను అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అన్నారు.

ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం : వైద్యాధికారి సనీ

ప్రజాశక్తి - క్రోసూరు

గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ అందుబాటులో లేకపోయినా ప్రజలకు మొదట సలహా ఇచ్చేవారు ఫార్మసిస్టులు అని వైద్య రంగంలో వీరి పాత్ర కీలకమని వైద్యాధికారి సనీ గ్రఫున్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న ఫాతిమాను సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. వైద్యాధికారిణి సనీ గ్రఫున్ మాట్లా డుతూ కొత్త వ్యాధులు కొత్త మందులు వస్తున్న ఈ నేపథ్యంలో ఫార్మసిస్టుల పాత్ర మరింత కీలకమని ఆమె అన్నారు.

ఫార్మసిస్ట్ ఫాతిమాను సన్మానిస్తున్న వైద్యాధికారులు

సమాజం ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఫార్మసిస్టులు చూపుతున్న నిబద్ధతకు ప్రజలందరూ కృతజ్ఞతలు తెలపాలన్నారు. కోవిడ్ సమయంలో టీకాలు, మందులు పంపిణీ, ప్రజలకు అవగాహన కల్పించడం లో వారు చేసిన కృషి అమోఘమన్నారు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఫార్మసిస్ట్ డే ను జరుపుకుంటారని ఈ సంవత్సరం థీమ్ థింక్ హెల్త్ బి థింక్ ఫార్మసిస్ట్ అని పేర్కొన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ చిన్న ఆరోగ్య సందేహాలు కైనా, పెద్ద ఆరోగ్య సమస్యల కైనా మొదట సలహా ఇచ్చేది ఫార్మసిస్ట్ అని పేర్కొన్నారు డాక్టర్ ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ను సాధారణ భాషలో రోగికి అర్థమయ్యేలా చెప్పేది కూడా ఆయనే ఒక రోగి ఈ మందు ఎప్పుడు తాగాలి, ఆహారంతో తీసుకోవచ్చా, ఇతర మందులతో కలిపి తీసుకుంటే ఏమైనా సమస్య వస్తుందా అని అడిగితే మొదట సమాధానం చెప్పేది ఫార్మసిస్ట్ అని అన్నారు అందుకే వారిని ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే ఆరోగ్య నిపుణులు అని కూడా పేర్కొంటారు అని తెలిపారు ఆరోగ్య రంగంలో రోగి, వైద్యుడు, సమాజం మధ్య వంతెనగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు

చలమయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మండలంలోని బెల్లంకొండ వారి పాలెం గ్రామానికి చెందిన టీటీడీ జేఈవో చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య (85) మృతికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం సంతాపం వ్యక్తం చేశారు. చలమయ్య భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలతో అంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో పాటు సంతాపం తెలిపిన వారిలో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, భాష్యం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

అన్నదానం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

పేదలకు నిత్యాన్నదానం

ప్రజాశక్తి - మాచర్ల

ప్రతిరోజు పేదలకు మూడు పూటలా నిత్యాన్నదానం చేస్తున్నట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ప్రతిరోజు బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదుల దగ్గర, ఫుట్‌పాత్‌లపై ఉండే అనాథలు, వృద్ధులు, వికలాంగులు, యాచకులకు స్వయంగా తానే వెళ్లి మూడు పూటలా నిత్య అన్నదానం చేస్తున్నట్లు గోవిందరెడ్డి చెప్పారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని మూగజీవులకు ఆహారాన్ని ప్రతినిత్యం అందిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు.

రేపు రుణ మేళాపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వీధి విక్రయదారులకు ప్రధానమంత్రి ఆత్మీ నిర్భయ, మెప్మా ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శనివారం రుణ మేళాపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషమర్ పి.హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టణంలోని అందరూ వీధి విక్రయి దారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

సొలసలో ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సొలస ఆరోగ్య సచివాలయంలో "స్వస్థ నారీ శక్తి వంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమం" జరిగినది. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 69 మంది మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్, షుగర్, బీ.పీ., హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. వైద్యాధికారి గారిచే గర్భిణీ స్త్రీలకు టిటి వ్యాక్సిన్ తో పాటుగా ఐరన్, కాల్షియం బిళ్ళలు ఇచ్చుట, వారికి ఆరోగ్య పరీక్షలు, కుటుంబ నియంత్రణ సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.భరద్వాజ, వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని తమ సేవలు అందించారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి - నకరికల్లు

తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన షేక్ సలాం, షేక్ కొలిమి బుడే సాహెబ్, చేజర్ల గ్రామానికి చెందిన షేక్ బాషా కుటుంబాలకు 5 లక్షల రూపాయల చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం బీమా సౌకర్యాలు పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగోతు సౌరయ్య, సొసైటీ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి వెంకట్రావు, షేక్ అహ్మద్ బు డే, అట్లూరి పుల్లమ్మ, వెంగళరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నాగోతు సౌరయ్య

పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తిా మాచర్ల :

మాచర్ల పట్టణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట సత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. పరిసర ప్రాంతాలలో చెత్త, ముళ్ళ పొదలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడంతో పాటు, పర్యావరణ హితం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి గత శుభ్రత పాటించాలని, స్వచ్ఛత పట్ల చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డిప్యూటీ సివిల్ సర్జన్ కేపీ చారి, మున్సిపల్ సిబ్బంది, రోటరీ క్లబ్ మాచర్ల సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సిబ్బంది

ప్రభుత్వ వైద్యశాలలో

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, శానిటరీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ కే.పి. చారి, డాక్టర్లు, హెల్త్ సెంటర్ సిబ్బంది, స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్, వెంకట్రామయ్య, క్లబ్ సభ్యులు, పట్టణ కౌన్సిలర్లు స్వచ్ఛందంగా హెల్త్ సెంటర్ పరిసరాలన్నీ పరిశుభ్రం చేశారు. అనంతరం హరితోత్సవ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ ఆవరణలో మొక్కలను నాటారు.

హనుమాపురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక మండల ప్రాథమిక అరోగ్య కేంద్రం పరిధిలోని హనుమాపురం గ్రామ క్లినిక్‌లో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "స్వస్థ నారి - శక్తి వంతమైన కుటుంబం"లో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోగులకు బీపీ, షుగర్ వంటి సాధారణ పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి హాజరైన మహిళలకు సర్వికల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఒరల్ కేన్సర్, టిబి వంటి వ్యాధులపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. కారంపూడి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం సశక్తం అవుతుందన్నారు. ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, కాలానుగుణంగా పరీక్షలు చేయించుకోవాలి. శిబిరంలో పీహెచ్సీ సూపర్‌వైజర్ మల్లయ్య, గ్రామ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివ, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా వర్కర్లు విజయబాయి, సక్రిబాయి సేవలు అందించారు. హనుమాపురం గ్రామ ప్రజలు ఈ శిబిరంపై సంతోషం వ్యక్తం చేశారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

అమ్మవారిని దర్శించుకున్న తహశీల్దార్ దంపతులు

ప్రజాశక్తి - కారంపూడి

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ దంపతులు అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి తహశీల్దార్ దంపతులు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికి వేదపండితుల ఆశీర్వచనాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తడి-పొడి చెత్త వేరు చేయడంపై సీఆర్పీలకు శిక్షణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి గృహ స్థాయిలో తడి పొడి చెత్త వేరు చేయటం, బిన్ బ్యాగ్ విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సత్తెనపల్లి మండలం, నందిగామ సుప్రీం ఎల్‌టిసిలో అమరావతి, అచ్చంపేట, బొల్లాపల్లి, దాచేపల్లి మండలాల నుండి నూతనంగా ఎంపికైన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సిఆర్‌పి)కు ఘన వ్యర్థాల నిర్వహణపై గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఆర్‌పిలు ప్రతి రోజు గ్రామాల్లో హరిత రాయబారులతో చెత్త సేకరణ సమయంలో ఇళ్ల వెంట తిరిగి తడి, పొడి చెత్త లను వేరు చేయడంపై గృహస్తులకు అవగాహన కల్పిస్తారని ఎంపిడిఓ తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం, గృహస్థాయిలో తడి–పొడి చెత్త వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి సిఆర్‌పికి కేటాయించిన 1000 కుటుంబాల్లో నూతరు శాతం అవగాహన కల్పిస్తారని తెలిపారు. చెత్త రహిత గ్రామాల సాధన, బిన్ – బ్యాగ్ విధానం పై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, మాస్క్, గ్లౌజెస్ ఉపయోగించు విధానంపై అవగాహన కల్పించారు. పల్నాడు జిల్లాలోని మిగిలిన 24 మండలాలకు చెందిన సిఆర్‌పిలకు అక్టోబర్ 1 వరకు ప్రతి రోజూ ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని, వివరించారు. ఆయా మండలాల ఎంపిడిఓలు, డిప్యూటీ ఎంపిడిఓలు తప్పనిసరిగా సిఆర్‌పిలను శిక్షణ కార్యక్రమం కు పంపాలని ఎంపిడిఓ టి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌పి నరసింహ నాయక్, డిప్యూటీ ఎంపీడీవో షేక్ అజీజుర్ రెహమాన్, గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, చిలువూరి కృష్ణ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సిఆర్పిలకు శిక్షణ ఇస్తున్న అధికారులు

చేబ్రోలులో చెత్తను తొలగిస్తున్న అధికారులు, గ్రామస్తులు, రేపూడి గ్రామంలో స్వచ్ఛతాహీ సేవలో పాల్గొన్న అధికారులు, దుగ్గిరాలలో పార్కును శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజలు

పలు గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవ

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి, సఫాయి మిత్రులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, పిపిఈ కిట్లు అధికారులు గురువారం పంపిణీ చేశారు. పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు కలిసి 'స్వచ్ఛతా హీ సేవ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించారు. చేబ్రోలు పంచాయితీ కొత్త రెడ్డిపాలెం శ్రమదానంలో డిప్యూటీ ఎంపిడివో ఎం.రవిశంకర్, ఎంపిడివో టి.ఉషారాణి పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీధులు, ప్రభుత్వసంస్థలు, ప్రజా ప్రదేశాలను శుభ్రపరచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్త వేయడం వలన కలిగే ప్రజా ఆరోగ్య నష్టాల గురించి వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో మరియు రోడ్లు, దారుల ప్రక్కన చెత్త వేయకుండా ఉండేలా, పంచాయతీ వర్కర్ల ఇంటింటి చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని అవగాహన కల్పించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడం, ప్రభుత్వ సంస్థలు, వీధులు, పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు మోదుగుల సుబ్బారెడ్డి, వణుకూరి కొండారెడ్డి, గాదె సుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది, ఎంసిక ఎస్.బి.ఎం.ప్రసాద్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పొన్నూరుకు సహకరించండి

ప్రజాశక్తి - పొన్నూరు

పట్టణాన్ని స్వచ్ఛ పొన్నూరుగా తీర్చిదిద్దడంలో ప్రజలు సహకరించాలని కోరారు. స్థానిక పట్టణంలోని 27వ వార్డులో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈద్గా ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. స్వచ్ఛ పొన్నూరు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని, అందరి తోడ్పాటుతోనే అది సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈద్గా ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబుకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్వచ్ఛ పొన్నూరు కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా రేపూడి గ్రామంలో గురువారం 'ఏక్ దిన్-ఏక్ ఘంటా-ఏక్ సాథ్' శ్రమదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వాటర్ ట్యాంక్ పరిసరాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇన్‌చార్జి ఎంపిడివో అధ్యక్షతన జరిగిన ఈ శ్రమదానంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాటర్ ట్యాంక్ చుట్టూ ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఇన్‌చార్జ్ ఎంపిడివో రవిబాబు, డిప్యూటీ ఎంపిడివో వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, స్వచ్ఛభారత్ మండల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు , సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు, మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమవంతు పాత్ర పోషించారు

ప్రజాశక్తి - దుగ్గిరాల

సేవా కార్యక్రమంలో పాల్గొనడం వల్ల గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ అన్నారు. స్థానిక క్రొత్తలాకుల వద్ద పిచ్చి గడ్డి ముళ్ళ కంప పెరిగి పాములకు ఆవాసాలుగా మారినా పార్కును స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమం చేపట్టడం వలన గ్రామాలు బాగుపడడమే కాక అనారోగ్యం బారిన పడకుండా అందరూ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల మనసుకు ప్రశాంతత సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ స్వరూప రాణి ఈవో పిఆర్‌డి జవహర్లాల్ నెహ్రూ టిడిపి నాయకులు గద్దె శ్రీనివాస్, పసుపులేటి రవి, వాసిరెడ్డి సుధాకర్, ఏడుకొండలు, కార్యదర్శి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం నిలిచిపోయిన భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

పారిశుధ్యంపై నిర్లక్ష్యం ఎందుకు?

ప్రజాశక్తి - తెనాలి

అధిక వర్షాలతో తాగునీరు కలుషితమై వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో పారిశుధ్యంపై అధికారుల నిర్లక్ష్యం ఏమిటని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధికారులను ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వెనక నిర్మాణం నిలిచిపోయిన మార్కెట్ భవనాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణం ఉన్న భవనం సెల్లార్లో అధికంగా నీరు చేరడం, భవనం చుట్టూ చెత్తాచెదారం పేరుకు పోవడం, భవనంలో మందుబాబుల వీరంగంపై స్థానికులు ఫిర్యాదు చేయడం వంటి ఘటనలపై ఆయన మండిపడ్డారు. డయేరియా, కలరా, అలాగే తెలియని వ్యాధులు ప్రబలకుండా పురపాలక సంఘం తీసుకోవాల్సిన చర్యలు విస్తృతంగా చేపట్టాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీకాంత్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్దిదారులకు అందజేశారు. టిప్పర్లబజార్‌కు చెందిన దాసరి షారన్ కుమార్‌కు రూ. 4 లక్షల 27 వేలు, బాప్టిస్ట్‌పేటకు చెందిన ముప్పన సతీష్‌కు, మార్కండేయ కాలనీకి చెందిన షరాన్ షాహినాకు, టిప్పర్లబజార్‌కు చెందిన రాయపూడి వెంకటేశ్వరరావుకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాయపాటి విజయకుమార్, పందెటి తిరుపతయ్య, నక్కా బాలకోటి, పందెటి మణికంఠ, చింతకింది వెంకటేశ్వరరావు, షేక్ అన్వర్, షరాన్, సింహాద్రి రామారావు, గజ్జల రమణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వృత్తి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఉపాధ్యాయులకు వృత్తి శిక్షణా తరగతులు ఎంతో అవసరమని ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ తెలిపారు. కుంచనపల్లి అరవింద పాఠశాల ఉపాధ్యాయులకు గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అంటే కేవలం పాఠాలను చెప్పేవాడు మాత్రమే కాదని, విద్యార్థి జీవితానికి మార్గదర్శిగా, ప్రేరణ శక్తిగా ఉండి విద్యార్థుల భవిష్యత్తుకు దారిని చూపే శిల్పి అని అన్నారు. కానీ నేటి పోటీ ప్రపంచంలో ఉపాధ్యాయులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. సమయా భావం, పెరుగుతున్న వృత్తి బాధ్యతలు, ఒత్తిడి పరిస్థితులు, వ్యక్తిగత- కుటుంబ జీవితాల మధ్య అసమతౌల్యం వంటి అంశాలు వారి పని తీరుపై తీవ్ర ప్రభావం చూపుతున్నా యన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయులకు మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం అభివఅద్ధికి దోహదపడేలా రూపకల్పన చేయబడిందన్నారు. డాక్టర్ కె.ఎస్.వెంకటేశ్వరకుమార్ సమయ నిర్వహణపై దృష్టి గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయుని పని గణనీయమైన దన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వి.ఎ.ఎల్. నరసింహారావు మాట్లాడుతూ ఒత్తిడి నిర్వహణ విషయంలో తరగతి గదిలో విద్యార్థులతో మమేకమవ్వడం సంతోషాన్ని స్పందన్నారు. డాక్టర్ కె.అనూష మాట్లాడుతూ వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌లో భాగంగా ఉపాధ్యాయుడు కుటుంబానికి కేంద్రంగా, పాఠశాలలో బోధన ఎంత ముఖ్యమో, ఇంటిలో కుటుంబానికి సమయం కేటాయించడం అంతే ముఖ్యమని ఈ శిక్షణలో స్పష్టం చేశారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ బి.కిషోర్ బాబు, వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎం.హెచ్ఎస్. డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులకు హాజరైన ఉపాధ్యాయులు

అన్నపూర్ణ థియేటర్ వద్ద ఓజీ చిత్ర వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఓజీ చిత్ర విడుదల సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక జనసేన నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అన్నపూర్ణ థియేటర్ వద్ద మంగళగిరి నియోజకవర్గ నాయకులు గంజి చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ పార్టీ ఇన్‌చార్జి, ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కట్ చేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్రం భారీ ఘన విజయం నమోదు చేసుకుందని తెలిపారు. గంజి చిరంజీవి మాట్లాడుతూ ఓజీ చిత్రం అభిమానుల అంచనా లకు మించేలా విజయాన్ని నమోదు చేసుకుందన్నారు. పార్టీ నాయకులు కంకణాల శంకర్ మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం ప్రస్తుతం ఓజి మానియా నడుస్తోందని తెలిపారు. చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్, నాయకులు ఖైరుల్లా, జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

మహిళలకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

మూడు నెలల కిందట కురగల్లు గ్రామంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రారంభించిన ఉచిత కుట్టు శిక్షణ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎస్ఆర్ఎం ఫౌండేషన్ గురువారం సర్టిఫికెట్లు అందజేశారు. కురగల్లు గ్రామానికి చెందిన సుమారు 30 మంది యువతులు కుట్టు శిక్షణ, కంప్యూటర్ ఆపరేటింగ్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. డిజైనింగ్ బ్లౌజులు, పంజాబీ డ్రెస్సులు, గాగ్రా, చుడిదార్ వంటి డ్రెస్సులను స్వయంగా కుట్టడం నేర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్బేరియా, మీడియా పీఆరోవో వేణుగోపాల్‌తో, రమేష్ కన్నన్, మరియదాసు, ట్రైనింగ్ టీచర్లు ప్రమీళ, ధనకుమారిలు సర్టిఫికెట్లు అందజేసి మహిళలకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలి

ప్రజాశక్తి - తాడికొండ

గురువులు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు బోధించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తాడికొండ కోఆర్డినేటర్ రాచపూడి వెంకట నరసింహారావు అన్నారు. గురువారం వెలగపూడిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపాధ్యాయుల నియామక పత్రాలు అందించిన సందర్భంగా నరసింహారావు ఉపాధ్యాయులకు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో గురువులు అత్యంత గౌరవనీయులైన వ్యక్తులని వారు జ్ఞానం పంచి విద్యార్థుల జీవితాలను దిశ నిర్దేశం చేస్తారని అన్నారు.

కాత్యాయని దేవిగా అమ్మవారు

ప్రజాశక్తి - పెదకాకాని

దసరా ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక శివాలయంలో భ్రమరాంబ అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం, భోజనం ఏర్పాటు ఆలయ అధికారులు సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షించారు.

లూర్దు రాజు మృతి బాధాకరం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

లూర్దు రాజు (ఫైల్)

మండలంలోని 113 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పూదోట లూర్దు రాజు(60) బ్రెయిన్ స్ట్రోక్‌తో గురువారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. లూర్దు రాజు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నాడు. గ్రామంలో రైతుల సమస్యలను నిత్యం తన సమస్యగా భావించి అధికారుల దృష్టికి తీసుకెళ్లేవాడని, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. లూర్ద్ రాజు ఆకస్మిక మరణం జీర్ణించుకోలేకపోతున్నామని గ్రామస్తులు తెలిపారు.

ఏఎస్ఎన్‌లో ఫార్మసిస్ట్ డే వేడుకలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తమ వృత్తి బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఫార్మసిస్ట్ వృత్తి ఆరోగ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన భాగమన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.కోటిరెడ్డి, ఐపిఎ ఎస్ఎఫ్ ఎస్ఎస్ మెంటార్ పి.భార్గవి, ఎన్ఎస్ఎస్ విభాగాల ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ టి. జ్యోతిబసు, కె.కళ్యాణచక్రవర్తి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న రామకృష్ణ ప్రభు తదితరులు

ఘనంగా చలమయ్య కాలేజి ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య డిగ్రీ కాలేజిలో నూతనంగా చేరిన విద్యార్థులకు గురువారం స్వాగత వేడుకలు నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు అధ్యక్షత వహించిగా, బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకష్ణప్రభు మాట్లాడుతూ 1958లో బాపూజీ కమిటీగా ఏర్పడి దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నట్లు చెప్పారు. రాఘవరావు మాట్లాడుతూ జీవితంలో స్థిరపడేందుకు డిగ్రీ తోడ్పడుతుందని, కావున ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ కష్టమైన పనిని కూడా ఇష్టంతో చేస్తే తేలిక అవుతుందని, విద్యతోపాటు, విలువలూ నేర్చుకోవాలన్నారు. అనంతరం గతేడాది నాల్గవ, రెండవ సెమిస్టర్‌లో అత్యధిక మార్కులతో టాపర్లుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు కళాశాల ప్రగతిని వివరించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సుభద్ర, కవిత, రమాదేవి పాల్గొన్నారు.

కళ్లం కాలేజీకి జాతీయ స్థాయి అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

మాధవరావును అబినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్

జాతీయ స్థాయిలో అత్యధిక ఇంటర్న్‌షిప్‌లను ఇంజినీరింగ్ విద్యార్థులు పూర్తిచేసిన సందర్భంగా ఏఐసిటిఇ గుర్తింపు పొందిన ఎడ్యుస్కిల్స్ కంపెనీ వారు బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇంజినీరింగ్ కళాశాల-2025 అవార్డును ప్రదానం చేసినట్లు కళాశాల చైర్మన్ చైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి తెలిపారు. 2024-2025వ విద్యా సంవత్సరంలో 3వ, 4వ సంవత్సరం విద్యార్థులు 1500 మంది ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, జెడ్ స్కేలర్ వంటి సాంకేతిక అంశాలలో ఇంటర్న్షిప్ కోర్సులను పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. ఇంటర్న్షిప్ కోర్సులకు కళాశాల స్థాయిలో సమన్వయ కర్తగా వ్యవహరించిన ఉపాధికల్పన విభాగం అధిపతి డాక్టర్ పిఎల్.మాధవరావుకు జాతీయ స్థాయిలో ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎక్సలెన్సీ అవార్డును ప్రదానం చేశారని డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పనాదికారికి పలువురు అబినందనలు తెలిపారు.

శ్యాప్ కోర్సును వినియోగించుకోవాలి

అవగాహన సదస్సులో యు శశిధర్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న శశిధర్

స్థానిక టిజెపిఎస్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం అధ్వర్యంలో ఎంబిఎ, బిబిఎ విద్యార్థులకు ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సాధనం అయిన 'శ్యాప్' గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు శ్యాప్ ఫైనాన్స్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ యు.శశిధర్ హాజరై మాట్లాడుతూ వివిధ వ్యాపార సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలను సులువుగా, వేగంగా, సమర్ధవతంగా నిర్వహించడంలో శ్యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్థుతం పరిశ్రమలు, వ్యాపార సంస్థలు శ్యాప్‌ను వినియోగించుకుంటున్నాయని రాబోయే రోజుల్లో ఇంకా వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున శ్యాప్ కన్సల్టెన్సీ రంగంలో విస్తతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎంబిఎ, బిబిఎ విద్యార్థులకు కమ్యూనికేషన్, మార్కెటింగ్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్ అంశాలపై ఉండే పట్టు శ్యాప్ కన్సల్టెంట్‌గా స్థిరపడటానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. శ్యాప్ కోర్స్‌ను విద్యార్థులు ఎప్పుడో చదువు అయిపోయిన తర్వాత కాకుండా కాలేజిలో ఉండగానే సాయంత్రం వేళ నేర్చుకుంటే సమయం ఆదా అవుతుందని, ఉద్యోగం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనితాదేవి, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ ఉప్పు. రవికుమార్, అధ్యాపకురాలు డాక్టర్ నిర్మలా రాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు

ఉద్యమ స్ఫూర్తి నింపిన యుటిఎఫ్ రణభేరి సభ..

ప్రజాశక్తి-గుంటూరు

విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గురువారం గుంటూరులో నిర్వహించిన యుటిఎఫ్ రణభేరి జాతా ముగింపు బహిరంగ సభ విజయవంతం అయ్యింది. రాష్ట్ర వ్యాప్తంగా 26 నుండి వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం ప్రాంగణంలో కిక్కిరిసిన ఉపాధ్యాయులతో సభ జరిగింది. ఉపాధ్యాయులు అధికంగా రావటంతో ప్రాంగణంలో, ఇండోర్ హాల్లోనూ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వేలాది మంది ఉపాధ్యాయులతో విజ్ఞాన మందిరం పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారిపోయింది. వివిధ జిల్లాల నుండి ఉపాధ్యాయుల ప్రభుత్వ విద్యారంగంపై, యుటిఎఫ్ పోరాటాలపై ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి ప్రారంభ ఉపన్యాసం చేయగా, ఎపిజెఎసి రాష్ట్ర ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న ఎపిజెఎసి చైర్మన్ విద్యాసాగర్

గేయాలు పాడుతూ, నృత్యం చేస్తున్న ఉపాధ్యాయులు

ఇండోర్ హాల్లో సభను వీక్షిస్తున్న ఉపాధ్యాయులు , భారీ సంఖ్యలో హాజరైన మహిళా టీచర్లు

రణభేరి జాతాలో పాల్గొన్న నాయకులకు జ్ఞాపికలు అందచేస్తున్న రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి బుక్‌హౌస్‌లో పుస్తకాలు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్‌విఆర్ జెసిలో స్మార్ట్ ఐడియా హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 పోటీలకు ప్రాథమికంగా కళాశాల నుండి 45 టీములను సిద్ధం చేసినట్లు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె.మురళీ మోహన్, డాక్టర్ కె.జగదీష్ తెలిపారు. ఆర్‌విఆర్ జెసిసిఇ-ఎస్‌టిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ ఐడియా కాంటెస్ట్‌లో విద్యార్థులు వ్యవసాయ ఫుడ్ టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి, రోబోటిక్స్, డ్రోన్లు, స్మార్ట్ ఆటోమేషన్, స్మార్ట్ ఎడ్యుకేషన్, హరిత సాంకేతికత, ఫిన్‌టెక్, స్మార్ట్ వాహనాలు, రవాణా, లాజిస్టిక్స్, పునరుత్పాదక, సస్టైనబుల్ ఎనర్జీ, అంతరిక్ష సాంకేతికత తదితర విభాగాలలో తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. మొత్తం 174 ఐడియాలు అందగా, వాటిలో ప్రతిభ కనబరిచిన జట్లకు నగదు ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్